
ప్రజాశక్తి

గురువారం 14 మార్చి 2024 5

పార్వతీపురం మన్యం



రేపు బిఎస్ఎన్ఎల్ వినియోగదారుల అవగాహన సదస్సు

పార్వతీపురం టౌన్ : వినియోగదారుల హక్కులు, బిఎస్ఎన్ఎల్ సేవలపై వినియోగదారులకు అవగాహన సదస్సును ఈనెల 15న ఆన్లైన్లో, ఆఫ్లైన్లో పార్వతీపురం టెలిఫోన్ ఎక్స్ఛేంజిలో నిర్వహించుచున్నట్లు శ్రీకాకుళం బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ ఆడమ్ గొల్లమూడి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో టెలికామ్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియాలో రిజిస్టర్ అయిన కన్స్యూమర్ అడ్వొకేసీ గ్రూప్ మెంబెర్స్ పరిశీలకులుగా పాల్గొంటారన్నారు. జిల్లా బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు ఈ సదస్సును ఆన్లైన్లో దిగువ ఇవ్వబడిన లింక్ ద్వారా కానీ, లేదా ఆఫ్లైన్లో కానీ పాల్గొని తమ సమస్యలు, సలహాలు తెలియజేయాలని తెలిపారు. లింక్ వివరాలు ఈనెల 15న మధ్యాహ్నం 3 గంటలకు, https://meet.google.com/zve-yxxm-yeu. గూగుల్ మీట్ లింక్ లో చేరాలన్నారు.

కురుపాం నియోజకవర్గం

సిపిఎం అభ్యర్థిగా మండంగి రమణ?



ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

రానున్న సాధారణ ఎన్నికల్లో కురుపాం నియోజకవర్గం నుంచి సిపిఎం అభ్యర్థిగా ఆ పార్టీ సీనియర్ నాయకులు, చెముడు గూడ ఎంపిటిసి సభ్యుడు మండంగి రమణ బరిలోకి దిగనున్నట్లు తెలిసింది. పార్టీ అధిష్టానం రెండు మూడురోజుల్లో రమణను అభ్యర్థిగా ప్రకటించే అవకాశం ఉందని తెలిసింది. ఇప్పటికే వైసిపి అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి, టిడిపి జనసేన ఉమ్మడి కూటమి అభ్యర్థిగా తోయక జగదీశ్వరిని ఆయా పార్టీలు ప్రకటించిన విషయం తెలిసిందే. మరో వైపు సిపిఎం బలపరుస్తున్న అభ్యర్థిగా మండంగి రమణ పేరు వినిపిస్తోంది. ఈ మూడు పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ రసవత్తరంగా ఉండబోతుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

1994 నుంచి రాజకీయ ప్రస్థానం..

మండంగి రమణ 1994లో మొదటిసారిగా సిపిఎం పార్టీలో చేరారు. అప్పటి సిపిఎం నాయకులు కీర్తిశేషులు పత్తిక హరిచంద్రుడు గిరిజనుల పక్షాన చేస్తున్న ఉద్యమాలు , పోరాటాలకు రమణ ఆకర్షితుడై సిపిఎంలో చేరారు. హరిశ్చంద్రుడు సేవా కార్యక్రమాల స్ఫూర్తితో సిపిఎం పార్టీలో చేరి పార్టీ అభివృద్ధికి కషి చేశారు. మంచి మనిషిగా, ప్రజా సేవకుడుగా మన్య ప్రాంతంలో రమణ గుర్తింపు తెచ్చుకున్నారు. గిరిజనులకు కష్టమొస్తే పగలైనా రాత్రయినా అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరిం చడంలో ముందుం టారు. గిరిజనుల హక్కులు, చట్టాలు, పోడు పట్టాలు, గిరిజన యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన, గ్రామంలో తాగునీరు, రోడ్లు, వైద్యం వంటి మౌలిక వసతుల కల్పన కోసం సిపిఎం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసి పరిష్కారానికి కృషి చేశారు. గిరిజనులు పండించే అటవీ ఫల సాయాలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఎన్నోసార్లు జిసిసి, ఐటిడిఎ కార్యాలయం ఎదుట గిరిజనులతో కలిసి పోరాటాలు చేసి వారికి మద్దతుగా నిలిచారు.

సర్పంచి, ఎంపిటిసిగా కొనసాగుతూ...

గిరిజనులు, దళితులు, బిసిలు, ఉద్యోగులు, వ్యాపారుల సహకారంతో మండంగి రమణ రెండుసార్లు సర్పంచ్‌గా, మరో రెండు సార్లు ఎంపిటిసిగా గెలుపొందుతూ వస్తున్నారు. 2004లో మొదటిసారిగా ఎల్విన్ పేట పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికయ్యారు. రెండోసారి 2009లో ఎంపిటిసిగా గెలుపొందారు. మళ్లీ 2014లో ఎల్విన్ పేట సర్పంచిగా విజయం సాధించారు. 2021లో జరిగిన ఎన్నికల్లో రిజర్వేషన్ మార్పులు కారణంగా చెముడు గూడ ఎంపిటిసిగా పోటీ చేసి గెలుపొందారు. రేషన్ కార్డులు, పింఛన్లు, గ్రామాల్లో బోర్లు, సిసి రోడ్లు, ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేస్తూ ఉత్తమ ప్రజా ప్రతినిధిగా గిరిజన గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.

నామినేషన్ల ఆఖరు వరకు ఓటరుగా నమోదు

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, జెసి, ఐటిడిఎ పిఒలు

ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల చివరి రోజు వరకు ఓటరుగా నమోదు కావడానికి ఫారం–6 సమర్పించవచ్చని జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఎన్నికల సంబంధిత అంశాల పట్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని ఆమె స్పష్టం చేశారు. తుది ఓటరు జాబితా ప్రకటన అనంతరం అందిన ఫిర్యాదులు, మీడియా నివేదికల ఆధారంగా విచారణ జరిపి 1305 తొలగింపులు చేపట్టినట్లు తెలిపారు. వీటిలో పాలకొండ నియోజక వర్గంలో 914, కురుపాం నియోజక వర్గంలో 338, పార్వతీపురం నియోజక వర్గంలో 355, సాలూరు నియోజక వర్గంలో 88 ఉన్నాయని వివరించారు. జిల్లాలో 769 లొకేషన్లలో 1031 పోలింగు కేంద్రాలున్నాయని ఆమె చెప్పారు. 26 పోలింగు స్టేషన్ల లొకేషన్లు, 244 పోలింగు కేంద్రాల పేర్లు మార్పుకు ఎన్నికల కమిషనుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. సమావేశంలో ఇన్ ఛార్జ్ డిఆర్ఒ జి,కేశవ నాయుడు, పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎ.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

రాష్ట్రంలో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లను పక్కాగా చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ఎన్నికల అధికారులు చేస్తున్న ముందస్తు ఏర్పాట్ల రాష్ట్ర సచివాలయం నుండి బుధవారం ఆయన జిల్లా కలెక్టర్లు, జిల్లాల పోలీస్ సూపరింటెండెంట్లు, పోలీస్ కమిషనర్లలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ముందస్తు ఏర్పాట్లలో భాగంగా పెండింగ్ ఫారాలు పరిష్కారం, ఓటర్ల గుర్తింపు కార్డుల పంపిణీని వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన వెంటనే అమల్లోకి రానున్న ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాష్ట్ర వ్యాప్తంగా పటిష్టంగా అమలు పర్చేందుకు కావలసినం యంత్రాంగాన్ని జిల్లా ఎన్నికల అధికారులు మరియు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్లు, పోలీస్ కమిషనర్లు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలుగకుండా, రీ పోలింగుకు అవకాశం లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రోజువారీ నివేదికలను నిర్ణీత ఫారాలలో తప్పనిసరిగా పంపించాలని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరు నిశాంత్‌కుమార్, జెసి ఎస్ ఎస్ శోభిక, ఐటిడిఎ పిఒలు కల్పనాకుమారి, సి. విష్ణుచరణ్, ఇన్‌ఛార్జి డిఆర్ఒ జి.కేశవ నాయుడు, డిప్యూటీ కలెక్టర్ ఆర్ వి సూర్యనారాయణ, పార్వతీపురం, పాలకొండ ఆర్‌డిఒలు కె.హేమలత, వి.వి.రమణ పాల్గొన్నారు.

మన్యంలో ఆగని విద్యార్థుల మరణాలు

జ్వరంతో ఏడేళ్ల గిరిజన బాలిక మృతి

ప్రజాశక్తి - కొమరాడ



మృతి చెందిన గిరిజన చిన్నారి తేజశ్రీ

పార్వతీపురం మన్యం జిల్లాలో గిరిజన విద్యార్థుల మరణాలు ఆగడం లేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్యసురక్ష తదితర వైద్య శిబిరాలు చేస్తూ ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని పాలకులకు చెబుతున్నా ఏజెన్సీ ప్రాంతాల్లో మరణ ఘోష వినిపిస్తుందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు ఏదో ఒక ఒక చోట మరణం సంభవిస్తున్నా కొన్ని సార్లు మాత్రమే అవి బయటకు వస్తున్నాయి. అలాంటి ఘటనే మండలంలోని అంటివలసలో బుధవారం చోటుచేసుకుంది.

మండలంలోని అంటివలసకు చెందిన ఊయక వెంకటేష్, లావణ్య దంపతుల పెద్దకుమార్తె అయిన తేజశ్రీ (7) గత రెండు రోజులుగా స్వల్ప జ్వరంతో బాధపడుతూ బుధవారం మధ్యాహ్నం మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రెండు రోజులు జ్వరం వచ్చి చనిపోవడమేమిటని గిరిజన ప్రాంత ప్రజలు వాపోతున్నారు. తేజశ్రీ అదే గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో రెండో తరగతి చదువుతోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో నిత్యం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నా ఆదిశగా క్షేత్రస్థాయిలో సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడం వల్లే రోజుకు ఒక చోట గిరిజనులు మృత్యువాత పడుతున్నారని గిరిజన సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, వైద్య శాఖ అధికారులు ఏజెన్సీ ప్రాంతాల్లో సంభవిస్తున్న గిరిజన మరణాలను నివారించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని గిరిజన సంఘాలు, గిరిజనులు కోరుతున్నారు.

సిపిఎం సంతాపం

గిరిజన సంఘం మండల నాయకులు ఊయక వెంకటేష్ కుమార్తె మృతి తీరని లోటని సిపిఎం నాయకులు కె.సాంబమూర్తి అన్నారు. తేజశ్రీ మరణ వార్త విన్న సిపిఎం నాయకులు వెంకటేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపే విచార వ్యక్తం చేశారు. అనంతరం సాంబమూర్తి మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ అంటూ గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వంలో రోజుకొక గిరిజన విద్యార్థి మరణించడం బాధాకరమైన విషయమని అన్నారు. ఇప్పటికే గిరిజన విద్యార్థులు అనేకమంది మరణించారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గిరిజన మరణాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెసి శోబిక, ఎఎస్‌పి, ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ

రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు

వాహనాలకు హై సెక్యూరిటీ నెంబరు ప్లేట్లు తప్పనిసరి

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

రోడ్డు ప్రమాదాలు జరుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింటు కలెక్టరు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలూ తీసుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి భద్రతా కమిటీలో గల శాఖాధికారులంతా తనిఖీచేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట్ల వాహనదారులు పాటించాల్సిన వేగం తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలలు, ప్రార్థనాలయాలు వద్ద వాహనాలు వేగం తగ్గంచేలా సూచకలు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్డు మరమ్మతు పనులకు కావాల్సిన నిధులు గూర్చి ప్రతిపాదనలు పంపించాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను ఐఆర్ఎడి నందు తప్పని సరిగా నమోదు చేయాలని అందుకుగాను జిల్లాలో గల ఆసుపత్రులన్ని ఐఆర్ఎడి యాప్ వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు, విద్యార్థులకు, డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వాహనాలకు హై సెక్యూరిటీ నెంబరు ప్లేట్లు తప్పని సరిగా బిగించుకోవాలని తెలిపారు. హిట్ అండ్ రన్ కేసులపై చర్యలు నిమిత్తం ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం అమలుకు కమిటీ నియమించాలని, వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ అధికారి సి.మల్లిఖార్జునరెడ్డి, ఎఎస్ పి సునీల్ శ్రావణ్, డిపిఒ బి.సత్యనారాయణ, పోలీసు, రోడ్లు భవనాలు, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

కెజిబివిల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - జియ్యమ్మవలస

మండలంలోని చినమేరంగి కెజిబివి పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికి ఆరు, ఏడు తరగతులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు దరఖాస్తులు కోరుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ మరడాన శ్రీదేవి తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ దరఖాస్తులను హెచ్టిటి పిఎస్// ఏపీ కేజీబీవీ ఏపీ ఎఫ్ ఎస్ ఎస్ . ఇన్ అడ్రస్‌కు ఈనెల 12 నుంచి కోరనున్నట్లు ఆమె తెలిపారు. అలాగే ఆరో తరగతికి 40 సీట్లు, ఏడో తరగతి రెండు సీట్లు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సిఇసి గ్రూపు వారికి 40 సీట్లకు గాను దరఖాస్తులు కోరనున్నట్లు తెలిపారు. ఈ దరఖాస్తుకు విద్యార్థిని ఆధార్, తల్లిదండ్రుల ఆధార్, రేషన్ కార్డు, ప్రస్తుతం చదువుతున్న పాఠశాల వివరాలు ఒక పాస్ ఫోటో మొబైల్ నెంబర్‌తో దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవచ్చన్నారు. చినమేరంగి కేజీబీవీ పాఠశాలకు వచ్చినా అక్కడే ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను పంపవచ్చని తెలిపారు.



మొల్లకు నివాళ్లు అర్పిస్తున్న అధికారులు

ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ జి.కేశవనాయుడు, జిల్లా సాలివాహన సంఘ గౌరవ అధ్యక్షులు కొత్తూరు శంకరరావు మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ మాట్లాడుతూ మొల్లమాంబ దేశం గర్వించదగ్గ మహిళ అని, భావితరాలకు స్ఫూర్తిప్రదాత అని పేర్కొన్నారు. తెలుగు భాషలో మొట్ట మొదట కవయిత్రిగా రామాయణ కావ్యాన్ని రాసి ఆమె అందరినీ విశేషంగా ఆకట్టుకున్నారని కొనియాడారు. జిల్లా సాలివాహన సంఘ గౌరవ అధ్యక్షులు కొత్తూరు శంకరరావు మాట్లాడుతూ మొల్ల జీవిత విశేషాలను తెలిపారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి కృష్ణ, శాలివాహన సంఘం జిల్లా కమిటీ జనరల్ సెక్రటరీ ఉరిటి యాదవ్, ప్రతినిధులు ఎస్. ఈశ్వరరావు, సిహెచ్ రమణ, ఒ.దారబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు, మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

కార్మికులకు అండగా ఉండే వారినే ఆదరిస్తాం

ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్

ప్రజాశక్తి - పాలకొండ

రాష్ట్రంలో మున్సిపాల్టీల్లో, కార్పొరేషన్లలో పనిచేస్తున్న కార్మిక సమస్యల పట్ల అవగాహన ఉన్నవారిని, పోరాటాలకు అండగా ఉన్నవారిని వచ్చే ఎన్నికల్లో కార్మిక కుటుంబాలు ఆదరిస్తామని, రాజకీయ పార్టీలు వారి వారి మేనిఫెస్టోల్లో మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఎజెండా పెట్టి ప్రకటించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ అన్ని పార్టీలను డిమాండ్ చేస్తుంది. పాలకొండలో బుధవారం జరిగిన మున్సిపల్ కార్మికులు జనరల్ బాడీ సమావేశం యూనియన్ నాయకులు పడాల భాస్కర్ రావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. వై. నాయుడు, సిఐటియు జిల్లా అధ్యక్షులు డి రమణారావు మాట్లాడారు. రాష్ట్రంలో 16 రోజుల సమ్మె అనంతరం ప్రభుత్వం ఇచ్చిన జీవోలు అమలు చేయడంలో పురపాలక సంఘాలు, కార్పొరేషన్లలో పాలకవర్గాలు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. వెంటనే బకాయి జీతాలు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న డెత్ క్లెయిమ్, కార్మిక కుటుంబాలకు ఉద్యోగాలు , ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలకొండ, పార్వతీపురం, సాలూరు మున్సిపల్ కార్మికుల వీధిల్లో, వార్డులలో ఎస్సీ ఎస్టీ సప్లైన్ నిధులు ఉపయోగించి, కమ్యూనిటీ హాల్లో, కల్యాణ మండపాలు నిర్మించాలని, కార్మికుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు, శ్మశానవాటికులకు నిధులు విడుదల చేయాలని, వచ్చే ఎన్నికల్లో అన్ని పార్టీలు మున్సిపల్ కార్మికుల సమస్యలపై వారి మేనిఫెస్టోల్లో కార్మికుల పక్షాన ఏమి చేస్తారో తెలియజేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆదరించమని తెలిపారు. కార్మికుల పోరాటాలకు అండగా ఉన్నవారిని ఆదరిస్తామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాలకొండ అధ్యక్ష కార్యదర్శులు వేణు సంజీవి, సురేష్ ,శ్రీదేవి ,విమల పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.



ప్రారంభానికి సిద్ధమవుతున్న ఆర్అండ్‌బి అతిథిగృహం

ఎన్నికల వేళ అధికారుల విశ్రాంతి కోసం

సిద్ధమవుతున్న అతిథి గృహం

ప్రజాశక్తి - సాలూరు

పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్ లో అసంపూర్తిగా నిర్మించి ఉన్న ఆర్ అండ్ బి అతిథి గృహం ఎన్నికల వేళ ఇప్పుడు సిద్ధమవుతోంది. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్, ఐటిడిఎ, జెసిలు తరచూ రాకపోకలు సాగించే అవకాశం వుంటుంది. దీంతో ఇక్కడ అసంపూర్తిగా ఉన్న అతిథి గృహాన్ని సిద్ధం చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఐటిడిఎ పిఒ విష్ణు చరణ్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పది రోజుల్లోగా పై రెండు గదులను సిద్ధం చేయాలని ఆదేశించడంతో అధికారులు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. సుమారు రూ.40లక్షల వ్యయంతో అన్ని హంగులు ఉన్న అతిథి గృహాన్ని తయారు చేసే పనిలో అధికారులు ఉన్నారు. ఈ ప్రదేశంలో మూడు దశాబ్దాల క్రితం ఓ పాత అతిథిగృహం వుండేది. అది శిథిలావస్థకు చేరడంతో దాని స్థానంలో కొత్త భవన నిర్మాణం చేపట్టారు. కాంట్రాక్టరు చేసిన పనికి బిల్లు చేయించుకుని అసంపూర్తిగా వదిలేయడం తో ఇప్పుడు ఎన్నికల పుణ్యమాని అధికారులు పూర్తి చేస్తున్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు రాకపోకల సందర్భంగా వారి విశ్రాంతి కోసం సిద్ధం చేస్తున్నారు.

'ఉపాధి' బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - కురుపాం



నిరసన తెలుపుతున్న గిరిజనులు, వ్యకాస, గిరిజన సంఘాల నాయకులు

ఉపాధి హామీ పనులు చేసి పెండింగిలో ఉన్న కూలీల బకాయిలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లి గంగు నాయుడు, గిరిజన సంఘం సీనియర్ నాయకులు ఎం.తిరుపతిరావు అధికారులను కోరారు. మండలంలో దురిబిలి గిరిజన గ్రామంలో బుధవారం పర్యటించి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గిరిజనులు గతేడాది నుండి చేస్తున్న ఉపాధి పనులకు సక్రమంగా బిల్లులు రాలేదని తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. గతేడాది రెండు గ్రూపుల్లో 32 మంది సభ్యులు భూ అభివృద్ధి పథకంలో ఉపాధి పని చేస్తే ఇంతవరకు బిల్లులు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి కారణమని అన్నారు. అలాగే ఈ ఏడాదిలో పని చేసిన గత ఐదు వారాల నుంచి ఉపాధి పనులకు వెళ్లి పనులు చేస్తున్నప్పటికీ ఒక్క వారం కూడా బిల్లు కాలేదని గిరిజనులు చెప్పారని అన్నారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో కరువు బారిన పడి ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో జీడి, చింతపండు పంట రాక, వరి పంట పండక గిరిజనులు వలస వెళ్లిపోతునా న్నరని, వలసలు నివారించడానికి ప్రభుత్వం పెట్టిన ఉపాధి చట్టం సక్రమంగా జరగడం లేదని అన్నారు. దీంతో కురుపాం నియోజకవర్గంలో గిరిజనులు ఇతర జిల్లాలకు పెసర, మినప చేలుతీతలకు తాత్కాలిక వలసలు వెళు న్నారని వెంటనే జిల్లా ఉపాధి హామీ పిడి స్పందించి గిరిజన ప్రాంతం లో అందరికీ ఉపాధి పనులు కల్పించి, బకాయిలు వెంటనే చెల్లించి వలసలు నివారించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, స్థానిక గిరిజనులు పాల్గొన్నారు.

నేడు కిమ్మి వంతెన ప్రారంభం

వీరఘట్టం : మండలంలోని కిమ్మి విజయనగరం జిల్లా రుషింగి గ్రామాల మధ్య నాగావళి నదిపై రూ.2750 లక్షలతో నిర్మించిన వంతెనను గురువారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రారంభించనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ డిఇఇ గౌరీశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయము 11.20గంటలకు ప్రారంభించనున్న తెలిపారు.

నిరుద్యోగులకు జాబ్ మేళా చక్కటి అవకాశం

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

జాబ్ మేళాకు హాజరై ఎంపికైన నిరుద్యోగులు ఉద్యోగాల్లో చేరి భవిష్యత్తును చక్కదిద్దుకోవాలని స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టి.శ్రీవరం అన్నారు. బుధవారం ఎపి గవర్నమెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో స్థానిక డిగ్రీ కళాశాల ఆవరణంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కోసం ప్రభుత్వం వివిధ కంపెనీలకు సంబంధించి జాబ్ మేళా నిర్వహిస్తుందని తెలిపారు. గిరిజన ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ నిరుద్యోగ యువతీ యువకులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ జాబ్ మేళాలో డెక్కన్ ఫైన్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, హీరో, అపోలో ఫార్మసీ, బిఎఫ్ఐఎల్ కంపెనీలు ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆరో సెమిస్టర్ విద్యార్థులు, డిగ్రీ పాసైన విద్యార్థులు, గుమ్మలక్ష్మీపురం పరిసర ప్రాంత నిరుద్యోగులు జాబ్ మేళాకు హాజరయ్యారు. ప్లేస్మెంట్ ఆఫీసర్ వి.కల్పన మాట్లాడుతూ ఉద్యోగం ఏ చోటైనా ఎంత జీతానికైనా చేయాలని కోరారు. జాబ్ మేళాలో 116 మంది అభ్యర్థులు పాల్గొనగా 38 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ శ్రీవరం



ఎండలో పనులు చేస్తున్న వేతనదారులు

ఉపాధి కూలీలకు నీడ కరువు

ప్రజాశక్తి -వీరఘట్టం

మండలంలోని ఉపాధి హామీ చట్టం ద్వారా చేపడుతున్న పనుల జరిగిన చోట కనీసం నీడ కరువైంది. పనులు జరిగిన ప్రాంతాల్లో టెంట్లు, మంచినీటి సదుపాయాలు కల్పించాల్సి ఉన్నా ఎక్కడా ఆ ఛాయలు కానరావడంలేదు. దీంతో వేతనదారులు చెట్ల నీడలో వేద తీర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రస్తుతం ఎండలు అధికంగా ఉండడం వల్ల ప్రభుత్వం ఎటువంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో వేతనదారులు నీడను ఆశ్రయించాల్సి వస్తుంది. ప్రస్తుతం మండలంలో 3,861మంది వేతన దారులు ఉపాధి పనుల్లో పాల్గొంటున్నట్లు ఉపాధి అధికారులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో కనీస సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.

నేడు ఇబిసి నేస్తం అందజేత

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

ఇబిసి నేస్తం కింద ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం గురువారం జరుగుతుందని బిసి కార్పొరేషన్ కార్యనిర్వహక సంచాలకులు ఆర్.గడ్డెమ్మ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో 1193 మంది లబ్ధిదారులకు రూ.1.79 కోట్లు పంపిణి జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం గురువారం వర్చువల్‌గా జరుగుతుందని, దీనిని వీడియో కాన్ఫరెన్స్ విధానంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేయడం జరిగింద తెలిపారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - కురుపాం

పోలీసుల ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాలకొండ డిఎస్‌పి కృష్ణారావు అన్నారు. బుధవారం నీలకంఠాపురం పోలీసులు మండలంలోని వలస బల్లేరులో నిర్వహించిన వైద్య శిబిరానికి డిఎస్‌పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్యశిబిరాన్ని సుమారు 350 మంది ప్రజలు సద్వినియోగం చేసుకున్నారన్నారు. నేత్ర పరీక్షల కోసం ప్రత్యేక వైద్య బృందం పరీక్షలు చేసిందన్నారు. అనంతరం కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా వృద్ధులకు దుప్పట్లు, గొడుగులు , దోమతెరలు యువతకు వాలీబాల్ కిట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎల్విన్ పేట సిఐ సత్యనారాయణ , స్థానిక ఎస్సై ఎ.నీలకంఠరావు, కురుపాం ఎస్ ఐ ఎస్. షణ్ముఖరావు, వైద్య అధికారులు బి. ప్రజ్ఞ, సాయి ప్రసాద్, సుకృత, సంధ్య, అభినవ్ కుమార్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి - పాచిపెంట

రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్‌శాఖ అధికారులు కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడం పట్ల సిఐటియు, రైతుసంఘం నాయకులు అధికారులకు అభినందనలు తెలిపారు. సక్రమంగా విద్యుత్ సరఫరా కాకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, లోఓల్టేజి సమస్య పరిష్కార నిమిత్తం కొత్త ట్రాన్సాఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరుతూ సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మికసంఘాల ఆధ్వర్యాన రైతులు ఇటీవల విద్యుత్ శాఖ ఎఇ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. వీరి పోరాటానికి విద్యుత్‌శాఖ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి స్థానిక ఎఇ కార్యాలయం వద్ద కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఏర్పాటు చేసిన ట్రాన్సఫార్మర్ పూర్తిస్థాయిలో సరిపోదని, కావున అధికారులు స్పందించి మరింత ఎక్కువ సామర్థ్యం కలిగిన ట్రాన్స్‌ఫార్మర్ ను ఏర్పాటు చేసి బ్రేక్ లేకుండా సాగునీరందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

వైసిపిలో చినంకలాం సర్పంచ్ చేరిక

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని చినఅంకలాం సర్పంచి పోల అప్పలనర్సమ్మ, తిరుపతిరావు దంపతులు టిడిపిని వీడి వైసిపి చేరారు. బుధవారం వైసిపి సీనియర్ నాయకులు ఆర్‌వి పార్థసారథి స్వగృహంలో స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు సమక్షంలో వీరు చేరారు. కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు పోల సత్యనారాయణ, జిల్లా వైసిపి జనరల్ సెక్రెటరీ వెంపలి గరురాజు, నాయకులు పోల బలరాం నాయుడు, డోకుల ముసల నాయుడు, బోను నూకల నాయుడు, పోల సత్యం, గౌరినాయుడు, బెహరా జోగులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సాలూరు : మండలంలోని దుగ్ధసాగరానికి చెందిన 30 టిడిపి కుటుంబాలు బుధవారం వైసిపిలో చేరాయి. వైస్ ఎంపిపి రెడ్డి సురేష్, సర్పంచ్ ప్రతినిధి ఎద్దు వేణు, జీగిరాం సర్పంచ్ సూరప్పలనాయుడు ఆధ్వర్యాన వందమందికి వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డిప్యూటీ సిఎం రాజన్నదొర వారిని పార్టీలోకి ఆహ్వానం పలికారు. సిఎం జగన్ సంక్షేమ, అభివృద్ధి పాలనకు ఆకర్షితులై వైసిపి లోకి టిడిపి నాయకులు కార్యకర్తలు చేరుతున్నారని చెప్పారు.

15 నుంచి బొద్దిడిలో జాతర

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మండలంలోని దుమ్మంగి పంచాయతీ బొద్దిడి సమీపాన వెలసిన పంచవర్ణేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 15 నుంచి 19వరకు పంచరాత్రి జాతర మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సర్పంచి పాలక క్రాంతి కుమార్ తెలిపారు. జాతర సందర్భంగా పలు సంస్కతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం డిఐఇఒ డి.మంజుల వీణ చేతుల మీదుగా ట్రైబల్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ లెక్చరర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో స్టేట్ ట్రెజరర్ గణపతినాయుడు అధ్యాపకులు జగానా. శ్రీనివాసరావు మరియు ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ సభ్యులు ఆకుల. రాజు, తెర్లి. రవికుమార్, తెర్లి మల్లికార్జునరావు పాల్గొన్నారు.

అనైతిక పొత్తును వ్యతిరేకించండి

ప్రజాశక్తి - సాలూరు

మతోన్మాద బిజెపితో టిడిపి, జనసేనకలిసి పోటీ చేయాలనే నిర్ణయాన్ని దళిత, గిరిజనులు, మైనార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాలని రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప ప్రకాశరావు కోరారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ ఈ పార్టీల మధ్య అనైతిక పొత్తును అన్ని వర్గాల ప్రజలు ప్రతిఘటించాలని కోరారు. మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ సిక్కులకు తీవ్ర భంగం కలుగుతుందని చెప్పారు. దేశాన్ని మనువాద హిందూ రాజ్యంగా మార్చాలని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి ల కూటమిలను ఓడించాలని ప్రకాశరావు ఆ ప్రకటనలో కోరారు.

గుమ్మలో పోలీస్ కవాతు

ప్రజాశక్తి - కురుపాం

మండలంలోని గుమ్మలో బుధవారం ఎస్ఐ ఎస్.షణ్ముఖరావు ఆధ్వర్యంలో బుధవారం పోలీస్ కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సీఆర్పీఎఫ్, సెంట్రల్ పారా మిలటరీ సిబ్బంది అయిన కేంద్ర బలగాలతో పోలీసుశాఖ ఆధ్వర్యంలో కవాతు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ సిఐ ఐఎస్ఎన్ రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

పార్వతీపురంలో బుధవారం గుర్తు తెలియని మృత దేహాన్ని స్థానికులు గుర్తించి పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. పట్టణ సిఐ పి.కృష్ణారావు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహన్ని జిల్లా కేంద్ర ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచామన్నారు. మృతి చెందిన వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు పట్టణ పోలీస్ స్టేషనుకు సమాచారం అందించాలని సిఐ కోరారు.

మహిళల ఆర్థికాభివృద్ధికే చేయూత : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కొమరాడ


వైఎస్సార్ చేయూత పథకం ద్వారా అందజేస్తున్న పెట్టుబడి సొమ్ముతో మహిళలు సొంతంగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్ఆర్ చేయూత నాలుగో విడత 4611 మంది సభ్యులు రూ .8.65 కోట్ల నమూనా చెక్కును ఎమ్మెల్యే మహిళలకు పంపిణీ చేశారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల రూపంలో నెరవేర్చుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అన్ని వర్గాల పేదింటి అక్క చెల్లెమ్మల కోసం దాదాపు 32 పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథ కాలు అమలు చేస్తున్నారన్నారు. అనంతరం సిఎం జగన్కు హృదిక్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి శెట్టి శ్యామల, జడ్పీటీసీ ద్వారపురెడ్డి లక్ష్మి, డిఆర్‌డిఎ ఇన్చార్జి పిడి వై. సత్యం నాయుడు, ఎంపిడిఒ ఎం.మల్లికార్జునరావు, ఎపిఎం వెంకటరమణ, వైస్ ఎంపిపిలు శరత్‌బాబు, అన్నపూర్ణ, కొమరాడ పిఎసిఎస్ అధ్యక్షులు సూరప్ప నాయుడు, సివిని అధ్యక్షులు గోపాలకృష్ణ, వైసిపి మండల కన్వీనర్ ద్వారపురెడ్డి జనార్ధన్, సీనియర్ నాయకులు శెట్టి మధుసూదన్ రావు, సింహాచలం నాయుడు, మల్లిబాబు, పలువురు ఎంపిటిసిలు, సర్పంచులు మహిళలు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

ప్రతి మారుమూల గిరిజన గ్రామానికి రహదారి సదుపాయం కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. కొమరాడ నుంచి అంటివలస, మసిమండ నుంచి లంజ గ్రామం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కూనేరు నుంచి మసిమండ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా పుష్ప శ్రీవాణి మాట్లాడుతూ గత కొన్నేళ్ల ఈ రహదారి పూర్తిగా మరమ్మతులకు గురవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలిసినప్పటికీ నిధులు కొరతతో ఇన్ని రోజులు జరగలేదని అన్నారు. కాంట్రాక్టర్లు కూడా పనులు చేసేందుకు ముందుకు రాకపోవడంతో రోడ్డు పనులు ఆలస్యంగా ప్రారంభమయ్యాయని తెలిపారు. అధికారులు సక్రమంగా నాణ్యతా లోపాలు లేకుండా రహదారి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ రహదారి పనుల కోసం ఎప్పటి నుండో గిరిజనులు ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. పనులు త్వరితగతిన ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఐటిడిఎ ఇఇ శాంతీశ్వరరావు, డిఇ ఎంపిపి శెట్టి శ్యామల, జడ్పిటిసి ద్వారపురెడ్డి లక్ష్మి, దేవుకోన సర్పంచ్ శ్రీరామవిజయ, నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి కన్వీనర్

బిటి రోడ్ల పనులు పూర్తి చేసేదెప్పుడు? : సిపిఎం

కొమరాడ : గిరిజన గ్రామాల రహదారులకు శంకుస్థాపన చేసి మధ్యేసి వదిలేయడమేనా? రోడ్డు పూర్తి చేసేది ఎప్పుడని సిపిఎం నాయకులు కొల్లి సాంబమూర్తి ప్రశ్నించారు. మండలంలోని పెద్దశాఖలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నాలుగు నెలల క్రితం కురుపాం ఎమ్మెల్యేగా మండలంలోని కోనవలస నుండి బొద్దవలస, దోవలవలస నుండి నందాపురం, నందాపురం నుంచి తమన్నదొర వలస, తమన్న దొరవలస నుంచి డంగభద్ర, కోనవలస సెంటర్ నుండి లక్ష్మీపేట, కంచరపాడు, విక్రాంపురం, కోనలి, అంటివలస, సుందరపురం కుమ్మరకుంట జంక్షన్, శివిని, కురింపేట తదితర గిరిజన గ్రామాలకు బీటీ రోడ్డు వేస్తామని చెప్పి జెసిబితో రోడ్డుకి ఇరువైపులా తవ్వేశారు కానీ రోడ్డుకు సంబంధించిన సామాగ్రిని వేయని పరిస్థితి నెలకొందన్నారు. ఇలాంటి సందర్భంలో మళ్లీ బుధవారం కొమరాడ నుండి అంటి వలస గ్రామానికి కూడా బీటీ రోడు వేస్తామని శంకుస్థాపన చేస్తున్నారు తప్ప ఇలా ఈ శంకుస్థాపనలు పైన తెలిపిన గిరిజన గ్రామాల రోడ్డు గాను పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేసి కాంట్రాక్టుకు పూర్తిగా బకాయి చెల్లించి పెండింగ్ పనులు వేగవంతం చేయాలని సందర్భంగా కోరారు. అలాగే పోడు భూములు గిరిజన రైతులు ఎంత సాగు చేస్తే అంత భూమికి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో గిరిజన సంఘం నాయకులు మధు, కైలాస్, గిరిజన నాయకులు పాల్గొన్నారు.



భామినిలో మహిళలకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కళావతి

ద్వారపురెడ్డి జనార్ధన్, నాయకులు మధుసూదన్‌రావు, వైస్ ఎంపిపి ఎస్.శరత్‌బాబు, వైసిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

భామిని : మహిళలకు వైఎస్ ఆర్ చేయూత అందించి, తద్వారా వారికి ఆర్థిక స్థితిగతులు మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వి.కళావతి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిపి దొడ్డ భవాని, ఎంపిడిఒ ఆర్.కిషోర్‌కుమార్ అధ్యక్షతన వైఎస్ఆర్ చేయూత నాలుగో విడత పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలంలోని 3482 మహిళలకు రూ.6 కోట్ల 52 లక్షలు 4 విడత వై ఎస్ ఆర్ చేయూత చెక్కును అందజేశారు. అనంతరం మూలగూడలో రూ.30 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. పసుకుడి జలజీవన్‌లో భాగంగా పూర్తి చేసిన మంచి నీటి కుళాయిలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి తోట సింహా చలం, వైస్ ఎంపిపి బోనగడ్డి ధర్మారావు, జెసిఎస్ కో-ఆర్డినేటర్ కొత్తకోట చంద్రశేఖర్, జెడ్‌పిటిసి బొడ్డేపల్లి చిన్నమ్మి, ప్రజాప్రతినిధులు బిడ్డిక తమ్మారావు, భార్గవ్‌నాయుడు, గెల్లంకి రమేష్, కొండగొర్రి మంగ, సరిసభద్ర, దాలయ్య పాల్గొన్నారు.

జెఎఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాస్ అన్నారు. పట్టణ పరిధిలో గల కొత్తవలస సచివాలయం -1 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమాన్ని నిర్వాసితుల కాలనీ నవిరి కమ్యూనిటీ భవనం బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్పర్సన్ బోను గౌరీశ్వరి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరూ ప్రభుత్వం అందిస్తున్న వైద్య సదుపాయాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొంటే ప్రజలు దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స చేయబడుతుందని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 శిబిరాల్లో స్పెషలిస్టు వైద్యులను, వైద్యాధికారులను నియమించి జీవనశైలి వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిపారు. అలాంటి వారిని గుర్తించి వైద్యులతో చికిత్స అందిస్తున్నారని, అవసరమైతే మందులు ఇంటికే తీసుకెళ్లి అందిస్తున్నారని తెలిపారు. రోగులు క్రమం తప్పకుండా మందులు వాడేలా సురక్ష కార్యక్రమంలో అవగాహన కల్పిస్తున్నారని, జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు గుండె, కిడ్నీ జబ్బుల వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న వారు వస్తే, వారికి పరీక్షలు నిర్వహిస్తున్నారని, దీంతో పాటు, వారు గతంలో వాడుతున్న మందులు అందించే ఏర్పాట్లు చేశారని అన్నారు. కార్యక్రమంలో ఆయా వార్డుల వైసిపి నాయకులు, వైద్యాధికారులు, వైద్యులు, ఎఎస్ఒ వీరినాయుడు, వైద్య సిబ్బంది, రోగులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



వైద్యశిబిరంలో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాస్

15న చిట్టి పూడివలసలో జెఎఎస్

ప్రజాశక్తి - వీరఘట్టం

మండలంలోని చిట్టిపూడివలసలో ఈనెల 15న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వహించనున్నట్లు ఎంపిడిఒ ఎంవిబి సుబ్రహ్మణ్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య, సచివాలయ సిబ్బంది సమయం పాటించి విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

ఓటింగ్ శాతం పెంచేందుకు అవగాహన

సాలూరు : మండలంలోని గిరిజన ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా బుధవారం స్వీప్ ప్రోగ్రాం నోడల్ అధికారి ఎ.రాజశేఖరరెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఒ బి.సత్యవతి పట్టు చెన్నూరులో గిరిజనుల అవగాహన కల్పించారు. గ్రామస్తులతో కలిసి ర్యాలీ, మానవహారం నిర్వహించి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో ఓటింగ్ శాతం 80 దాటించే లక్ష్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏజెన్సీ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు సిడిపిఒ సత్యవతి తెలిపారు.

ఆదివాసీల భవిష్యత్తు కోసం పోటీకి సిద్ధం

హిజ్రాల సంఘ నాయకులు గీతారాణి

ప్రజాశక్తి - కురుపాం



కురుపాం ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గం ఏర్పాటైనప్పటి నుంచి నేటివరకు ఎందరో ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా బాధ్యతలు చేపట్టినా ఇంకా ఏజెన్సీ ప్రాంతంలో రహదారి, తాగు నీరు, ఇతర మౌలిక సదుపాయాలకు నోచుకోని గిరిజన గ్రామాలు ఎన్నో ఉన్నాయని కురుపాం నియోజకవర్గంలో శతశాతం అభివృద్ధికి, ఆదివాసీ యువత భవిష్యత్తు కోసం తాను ఈసారి 2024సాధారణ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని హిజ్రాల సంఘం నాయకులు అడ్డాకుల గీతారాణి అలియాస్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆదివాసీ యువత ఉద్యోగం, ఉపాధి అవకాశాలు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతుండడాన్ని తాను గుర్తించానని, శారీరక వైకల్యం ఉన్న తాను ఎన్నో రకాల ఇబ్బందులు పడి తనలాంటి వారు ఇబ్బందులు పడకూడదని భావించి హిజ్రాల సంఘం ఏర్పాటు చేసి దాన్ని జిల్లా, రాష్ట్ర స్థాయి సంఘాలు ప్రతినిధులతో అనుసంధానం చేసి అనేక సంక్షేమ పథకాలను, ఉపాధి శిక్షణలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఏటా గిరిజన సంక్షేమ విద్యార్థులు పదుల సంఖ్యలో మృత్యువాత పడుతున్నారని, ఉపాధి అవకాశాలు స్థానికంగా లేక పట్టణాలకు వలసలు వెళ్లి పోవాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. ఆదివాసీ మహిళలు, యువత, నాయకుల్లో చైతన్యం నింపేందుకు, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీకి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. కురుపాం ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ కులం జాతాపులో పుట్టిన తనకు ఐదు మండలాల్లో సత్సంబంధాలున్నాయని, అలాగే వేలాది మంది స్నేహితులు, హిజ్రాల సంపూర్ణ మద్దతు ఉందని, రాజకీయ పార్టీలు అవకాశం ఇస్తే ఆ పార్టీ తరపునైనా, లేకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు.

ఆకస్మిక బదిలీ వెనుక ఆంతర్యమేంటో?

ప్రజాశక్తి మక్కువ

ఇటీవలే ఎన్నికల ప్రక్రియలో భాగంగా బదిలీపై వచ్చిన మక్కువ తహశీల్దార్ సింహాచలం ఆకస్మిక బదిలీ వెనుక మర్మమేమి దాగి ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. స్థానికంగా మంగళవారం వరకు విధులు నిర్వహించిన ఆయన బుధవారం సాలూరు మండలానికి బదిలీ అయినట్లు వార్తలు సోషల్ మీడియాలో కూడా నిలబడ్డాయి. మరో ఒకటి రెండు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో ఈ ఆకస్మిక బదిలీకి ప్రాధాన్యత సంతరించుకుంది. తహశీల్దార్ బదిలీపై వచ్చి కనీసం నెలరోజులు కూడా గడవకముందే బదిలీ కావడం సర్వత్రా చర్చకు దారి తీసింది. ఇదిలా ఉండగా ఇటీవల కాలంలో తహశీల్దార్ కార్యాలయం వెళ్లే ప్రజాప్రతినిధులు సమస్యలపై వెళ్తే ప్రజలకు రెవెన్యూ కార్యాలయంలో ఒకరిద్దరు అధికారుల మినహా మిగిలిన వారంతా ఏకవాక్యంతో వచ్చిన వారిని సంబోధిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా సర్వే డిపార్ట్మెంట్లో ఓయ్.. నువ్వు.. అటువంటి పదాలను ఉపయోగిస్తూ ఉండడంతో కొంతమందికి ఇబ్బందికరంగా ఉందని అసహనం ప్రజల్లో వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా కార్యాలయాలకు వచ్చే ప్రజలు, ప్రజాప్రతినిధుల పట్ల అధికారులు ఒకంత గౌరవంతో వ్యవహరించాలని పలువురు కోరుతున్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని సభ్యుల ధ్వజం

ప్రజాశక్తి - సీతంపేట

వేసవి కాలం ప్రారంభమైందని, గ్రామాల్లో తాగునీటికి ప్రజలు కటకటలాడుతున్నారని, కావున తాగునీటి సమస్య పరిష్కరించాలని సభ్యులు ధ్వజమెత్తారు. మండల సర్వసభ్య సమావేశం బుధవారం స్థానిక వైటిసిలో ఎంపిపి ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దోనుబాయి సర్పంచ్ కూరంగి వెంకినాయుడు, దారపాడు సర్పంచి సుందరమ్మ, ఎంపిటిసి సభ్యులు కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య మొదలయిందని, ఇక రానున్న వేసవిలో ఈ సమస్య మరింత పెరగనుందని, కావున శాశ్వత పరిష్కారం చేపట్టాలని ఆర్‌డబ్ల్యుఎస్ జెఇను నిలదీశారు. దీనికి ఎంపిపి ఆదినారాయణ కలుగజేసుకొని తాగునీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి అంచనాలు వేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. అలాగే గ్రామాల్లో ఇంటింటి కొళాయి వేసినా ఇంతవరకు ప్రారంభం కాలేదని అన్నారు. అలాగే కిల్లాడ దోనుబాయి, మానాపురం గ్రామాల్లో సిగ్నల్ లేకపోవడంతో బయోమెట్రిక్‌లు వేయలేకపోతున్నామని, కావున ఆఫ్‌లైన్ ద్వారా రేషన్ అందించాలని సర్పంచ్ వెంకినాయుడు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఉపాధిహామీ వేతనదారులకు డిసెంబర్ నుండి ఇప్పటి వరకు వేతనాలు ఇవ్వలేదని సర్పంచులు సుందరమ్మ, వెంకీ నాయుడు తెలపగా, ఎపిఒ సాగర్ స్పందిస్తూ రూ.15కోట్ల 17 లక్షలు వేతనాలు రావాల్సి ఉందన్నారు. ఆయిల్ ఇంజన్లు, దుక్కు మిషన్లు రాలేదని సర్పంచ్ సుందరమ్మ అడగ్గా, మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ ఆ పథకం కోర్టులో ఉందని సమాధానం ఇచ్చారు.



మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి ఆదినారాయణ

కుసిమి సర్పంచ్ ఎస్.కూర్మారావు మాట్లాడుతూ తమ పంచాయతీలో మూడు లక్షల విద్యుత్ బిల్లులు వచ్చాయని, తగ్గించాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ శాఖ ఎఇ జి.నీలిమ మాట్లాడుతూ విద్యుత్ సమస్య ఉంటే తమ కార్యాలయాన్ని సంప్రదించాలనిచ వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. ఎంపిడిఒ కె.గీతాంజలి మాట్లాడుతూ ప్రిజం-10 పై గ్రామాల్లో అన్నిశాఖల సిబ్బంది అవగాహన కల్పించాలని అన్నారు. సమావేశంలో ఇఒపిఆర్‌డి కొండపల్లి సత్యం, ఎఒ మానస, జెఇ కిరణ్, జడ్పిటిసి ప్రతినిధి రాము, ఎంపిటిసి చంద్రశేఖర్, పలువురు అధికారులు, సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : సిడిపిఒ

ప్రజాశక్తి - పాచిపెంట

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సిడిపిఒ బి.అనంతలక్ష్మి అన్నారు. పోషకాహార పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలతో పోషణ పక్వాడ కార్యక్రమంపై ర్యాలీ, మానవహారం ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ 15 రోజులు ప్రతి అంగనవాడీ కేంద్రం వద్ద ప్రతిరోజు గర్భిణీలకు, బాలింతలకు, కిశోర బాలికలకు, పిల్లలకు పోషకాహార ప్రాముఖ్యత గురించి తెలియజేయాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. అలాగే పిల్లల్లో మేధాశక్తి, చురుకుదనం పెంపొందించేలా ఆటపాటలతో కూడిన విద్య, ఆహారపు అలవాట్లు పెంపొందించేలా కృషి చేయాలన్నారు. అనంతరం ఓటు హక్కు ఆవశ్యకత గురించి అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. నీ ఓటు నీ భవిష్యత్తు.. ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలని పోలింగ్ శాతం పెంచాలని తదితర అంశాలపై నోడల్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పాచిపెంటలో ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీలు

కురుపాం : పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా కురుపాం-3 అంగన్వాడీ సెంటర్ వద్ద పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల పౌష్టికాహారం ఆవశ్యకత కేంద్రాల్లో అందిస్తున్న సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఎన్ఎంలు డి.పద్మ, నిర్మల, అంగన్వాడీ కార్యకర్తలు జె.సరోజ, ఎస్.వసంతరాణి, పి.సరస్వతి, ఎస్.శోభారాణి, సూర్యకుమారి, రాధాకుమారి, అమ్మాజీ , లక్ష్మి, సత్యవతి పాల్గొన్నారు.

టిడిపితోనే ప్రజా సంక్షేమం : గుమ్మడి

ప్రజాశక్తి - పాచిపెంట

ప్రజా సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని పొలిట్ బ్యూరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి అన్నారు. మండలంలోని విశ్వనాథపురంలో బుధవారం మండల టిడిపి అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు సమస్యలను గ్రామస్తులు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్‌పి భంజ్‌దేవ్, టిడిపి నాయకులు పిన్నింటి ఈశ్వరరావు, ముఖీ సూర్యనారాయణ, గూడెపు యుగంధర్, కొత్తల పోలినాయుడు, పల్లేడ ఉమామహేశ్వరరావు, దండి మోహన్‌రావు, చల్లా కనకారావు, మంచాల పారమ్మ, గొర్లె సత్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మక్కువ : మండలంలోని శంబరలో బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ" కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పంచాయితీ నుండి పలువురు యాదవ కుటుంబాలు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు సంధ్యారాణి సమక్షంలో చేరారు, మండల టిడిపి అధ్యక్షులు గుల్ల వేణుగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో నైదాన గణ, నైదాన సూర్య, ఆవాల వెంకటేష్, మద్ది రాము, పుర్రు నారాయణ నైదాన, మద్ది, కోయ్యాన, సబ్బి, ఆవాల కుటుంబీకులు, తదితరులకు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామ యువత మాట్లాడుతూ ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మమ్మల్ని పట్టించుకోవటం లేదని, రోడ్లు, మంచినీటి సౌకర్యం, కల్పిస్తామని, చెప్పి నేటికీ కార్యరూపం దాల్చకుండ మోసం చేస్తున్నారని అందువలనే పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మావుడి ప్రసాదరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురంరూరల్ : టిడిపి ఆధ్వర్యంలో బుధవారం పార్వతీపురం మండలంలోని పలు గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలోని లచ్చిరాజు పేట, పుట్టూరులో సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, బోను చంద్రమౌళి, గౌరజాన చంద్రమౌళి, వి.సురేష్, ఆర్.తవిటినాయుడు, ఎం.అప్పలనాయుడు, జి.ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.